ప్రజాశక్తి

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ఇంద్రకీలాద్రిపై సాంస్కృతిక ప్రదర్శనలో కళాకారులు

పెరిగిన సందర్శకులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ, అర్బన్ : ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు మంగళవారం గాయత్రీ దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు యాత్రికులకు దుర్గమ్మ దర్శనం కొనసాగింది. సర్వదర్శనం క్యూ లైన్‌తోపాటు రూ.100, రూ.300 టికెట్లు క్యూలైన్లలో యాత్రికుల రద్దీ కొనసాగింది. దసరా ఉత్సవాల్లో విఐపి, వివిఐపిలకు దర్శనం టైం స్లాట్లు కల్పించిన క్రమంలో ఆయా వేళల్లో మంత్రులు, (మిగతా 2లో)

తొలగని యూరియా కష్టాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా అందలేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. వందలాది మంది రైతులు అక్కడ క్యూలో నిలబడి ఉండడమే దీనికి నిదర్శనం. యూరియా అందరికీ అందకపోడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తంగా పెనుగొలనులో 25 టన్నులు, రాజవరంలో 5 టన్నులు, ఊటుకూరు 16 టన్నులు సరఫరా చేశారు. ఈవిషయమై వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్ మాట్లాడుతూ గతేడాది కంటే ఈ ఏడాది మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎక్కువ యూరియా సరఫరా చేసి రైతులకు అందజేసినట్లు తెలిపారు.



గంపలగూడెం మండలం ఊటుకూరులో క్యూలో నిలబడిన రైతులు

విధుల్లో స్కూల్ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు

అదుపుతప్పిన బస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు వద్ద బస్సు నడుపుతున్న డ్రైవర్‌కు ఆకస్మికంగా గుండెపోటు వచ్చింది. రామవరప్పాడు రింగ్ నుండి గుణదల వైపు వెళుతున్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో అదుపుతప్పి ఓ ద్విచక్ర వాహనదారుడిని, డివైడర్ బస్సు ఢీకొంది. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించారు. డ్రైవర్‌కు సిపిఆర్ నిర్వహించి ఆసుపత్రికి తరలించారు. దీంతో స్కూల్ బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. బస్సులో 30 మంది స్కూల్ విద్యార్థులు ఉన్నారు.

కంకిపాడు - కర్నూలు మధ్య ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివద్ధి సంస్థ (ఎపిటిడిసి) రానున్న సీజన్‌ను దష్టిలో పెట్టుకొని కంకిపాడు - కర్నూలు రూట్‌లో ప్రత్యేక సర్వీస్‌ను ప్రారంభించినట్లు డివిజనల్ మేనేజర్ కష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం కంకిపాడు - కర్నూలు రూ.625, కంకిపాడు - నంద్యాల రూ.525 టికెట్ల రేటుతో ప్రత్యేక సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతీ రోజూ రాత్రి 8.30 గంటలకు కంకిపాడు నుండి బయలుదేరి 9 గంటలకు బెంజ్ సర్కిల్, 9.15 గంటలకు వారధి వద్ద బస్టాప్‌లలో హాల్ట్‌లు ఉంటాయని తెలిపారు. బల్క్ బుకింగ్స్‌పై కార్పొరేట్ డిస్కౌంట్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు విజయవాడ కేంద్ర రిజర్వేషన్ కార్యాలయం లోనూ, మొబైల్ 98480 07025 లోనూ, టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-45454లో సంప్రదించవచ్చని కష్ణ చైతన్య ఆ ప్రకటనలో తెలిపారు.

ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

ప్రజాశక్తి - విజయవాడ : విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఇద్దరు ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సస్పెండ్ చేశారు. జిల్లా ఎఆర్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు ఎఆర్‌హెచ్‌సి-1252 కె.సుగుణా కరరావు, ఎఆర్‌హెచ్‌సి 2652 కె.జే.షడ్రక్ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబరు 514/2024 కేసులో ముద్దాయి అయిన బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి అలియాస్ రాజు అలియాస్ బిట్టు అలియాస్ బయ్యపు రెడ్డిని కోర్టు వాయిదా నిమిత్తం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి విజయవాడ తీసుకువచ్చారు. కోర్టు వాయిదా అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలులో అప్పజెప్పడానికి తీసుకువెళుతున్న క్రమంలో దేవరాపల్లి గ్రామ శివారులో ఎస్కార్ట్‌గా వెళ్లిన పోలీస్ వారి కళ్లుగప్పి ముద్దాయి పరారయ్యాడు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించి ముద్దాయి తప్పించుకుపోవడానికి కారణమైన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను సిపి సస్పెండ్ చేశారు.

జిఎస్‌టి సంస్కరణలతో వినియోగదారులకు మేలు

20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపనుందని 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ అన్నారు. బీసెంట్ రోడ్డులో గల చార్టర్డ్ అకౌంటెంట్ భవన్ కార్యాలయంలో చార్టెర్డ్ అకౌంటెంట్స్‌తో ఏర్పాటు చేసి వర్క్‌షాపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లంకా దినకర్ మాట్లాడుతూ తాజా సంస్కరణలతో తర్వాత 90 శాతం కుటుంబాల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బ్రాంచ్ ఐసిఎఐ (ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా) చైర్మన్ సీఏ కె.నారాయణ, సెక్రటరీ సీఏ మనీష్ కుమార్ జైన్ పాల్గొన్నారు.



రైతన్నకు యంత్ర సాయం ఎప్పుడో ?

ప్రభుత్వ ప్రకటనపై తీవ్ర జాప్యం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పంటల సాగుకు అవసరమైన యంత్ర పరికరాలకు రాయితీని అందించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. 2025-26 ఖరీఫ్ సీజన్ మరో వారం రోజులో ముగుస్తున్నా రాయితీ యంత్ర పరికరాల పంపిణీకి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ రాయితీ అందకపోవడంతో పరికరాలను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం రాయితీ అందిస్తున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఏటా రూ.6 కోట్ల విలువైన యంత్ర ఉపకరణాలకు రాయితీ అందించేవి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాలో 1,650 మంది రైతులకు యంత్ర పరికరాలపై రూ.1.96 కోట్ల రాయితీని అందించాయి. కల్టివేటర్, దమ్ము చక్రాలు, ఫడ్లర్‌లు, ప్లవ్, సీడ్ వేసే యంత్రాలతోపాటు నూర్పిడి యంత్రాలు, పవర్ స్ప్రేయర్లు తదితరాలు రాయితీపై అందిస్తారు. రాయితీ ఉండటంతో ఉపకరణాల వ్యయంలో సగం భారం రైతులకు తగ్గుతోంది. ఖరీఫ్ సీజన్లో ప్రతి ఏటా జూలైలోపు యంత్ర పరికరాలను రైతులకు అందించేవారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా ఈ ఏడాది రాయితీ యంత్రాలపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి రాయితీ ప్రకటన కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

సూక్ష్మ పరిశ్రమలకు ఊతం ఇచ్చేనా?

యంత్ర పరకరాల సరఫరా బాధ్యతల ను గత ఏడాది ఆగ్రోస్ (ఎపిఎస్‌ఎఐడిసి లిమిటెడ్) నోడల్ ఏజెన్సీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు రైతులకు యంత్ర పరికరాలను అందించాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ యంత్ర పరికరాల తయారీ పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయి. గుడివాడలో ఈ రంగంలో అత్యధిక సంఖ్యలో సూక్ష్మ పరిశ్రమలున్నాయి. ట్రాక్టర్లకు అవసరమైన పరికరాలు ఈ సూక్ష్మ పరిశ్రమల్లో ఎక్కువగా తయారు చేస్తారు. పరికరాలను రాయితీపై అందిస్తే ఒడిదుడుకుల్లో ఉన్న సూక్ష్మ కంపెనీలకు ఒకింత ఆర్డర్లు లభిస్తాయని కంపెనీల యజమానులు చెబుతున్నారు.





పెరిగిన సందర్శకులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు దుర్గమ్మను దర్శించుకున్నారు. మంత్రులు వి.అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పరిటాల సునీత, బండారు శ్రావణ శ్రీ, గల్లా మాధవి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తోపాటు తాడేపల్లి గూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు దుర్గమ్మను దర్శించుకున్న వారిలో ఉన్నారు. అలాగే సర్వదర్శనం క్యూలైన్లోనూ సందర్శకుల రద్దీ కొనసాగింది. తొలి రోజున 75 వేల మంది యాత్రికులు దుర్గమ్మను దర్శించుకోగా, రెండో రోజు సాయంత్రం ఐదు గంటల సమయానికి 61 వేల మంది దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సుమారు 85వేల మంది దర్శించుకోవచ్చని అంచనా.

ఏర్పాట్ల పరిశీలన

దసరా ఉత్సవాల సందర్భంగా ప్రకాశం బ్యారేజి సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సిసి ఫుటేజ్ ద్వారా ఉత్సవాలను కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పర్యవేక్షించారు. కలెక్టర్, సీపీ, విఎంసీ కమిషనర్ వేర్వేరుగా క్యూలైన్లలో ఉన్న యాత్రికులతో ఉత్సవ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. లడ్డు ప్రసాదాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.

రూ.25.48 లక్షల ఆదాయం

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ రెండో రోజు సాయంత్రం ఐదు గంటల సమయానికి అమ్మవారి పలు సేవలు, దర్శన టికెట్ల విక్రయాల ద్వారా రూ.25,48,725 ఆదాయం వచ్చినట్లు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అధికారులు ప్రకటించారు.

కనుల పండుగగా నగరోత్సవం

దేవి శరన్నవరాత్రులు సందర్భంగా నిర్వహించే ఆది దంపతుల నగరోత్సవ సేవ మంగళవారం సాయంత్రం కనుల పండువగా సాగింది. శ్రీగంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతోపాటు కేరళ వాయిద్యాలు, కోలాట నత్యాలు, కావడి నత్యాలను కళాకారులు ప్రదర్శించారు. మహా మండపం నుంచి ప్రారంభమైన నగరోత్సవం కనకదుర్గ నగర్, రథం సెంటర్, దుర్గాఘాట్, దుర్గగుడి ఫ్లైఓవర్ మీదగా దుర్గమ్మ ఆలయానికి చేరుకుంది.

దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

దుర్గ అమ్మవారి కరుణాకటాక్షాలతో దేశం సుభిక్షంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆకాంక్షించారు. మంగళవారం దుర్గా అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.

దూరప్రాంత భక్తులకు దర్శన అవకాశం కలిగేలా స్థానికులు సహకరించాలి

దుర్గగుడి నూతన చైర్మన్ బొర్రా

దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి కాక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తున్నారని వారికి అమ్మవారి దర్శనం లభించేలా స్థానికులు సహకరించాలని దుర్గగుడి చైర్మన్ గా నియమితులైన బొర్రా రాధాకష్ణ (గాంధీ) కోరారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ... స్థానికులు పలుమార్లు దర్శనం చేసుకోవడం వల్ల, దూర ప్రాంతాల వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇతరులకు దర్శన భాగ్యం దక్కేలా అందరూ సహకరించాలని కోరారు. విఐపి లు సైతం ఒకరికే పలుమార్లు పాసులు జారీ చేయకుండా, కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్నారు. తనను దుర్గ గుడి చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. గంటలోపుగా ఉచిత దర్శనం పూర్తవుతోందని, దీంతో సామాన్య భక్తులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

ప్రముఖుల సందర్శన

మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో... ఆదాయ పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సునీత బిర్లా, అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు జోగేశ్వరరావు, ఐఏఎస్ అధికారులు చక్రధర్ బాబు, కష్ణ తేజ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఉత్తరప్రదేశ్ లోని ఘోసి లోక్ సభ ఎంపీ రాజీవ్ రాయ్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఐపీఎస్ అధికారి రవీంద్రనాథ్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా కోర్టు న్యాయమూర్తి రాఘవ, పోస్కో కోర్టు న్యాయమూర్తి భవాని తదితరులు ఉన్నారు.



ఈ రహదారిని బాగు చేయండి...

ప్రజాశక్తి-వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో ఇటీవల కురిసిన వర్షాలకు మైత్రి రోడ్డు దారుణంగా దెబ్బ తిన్నది. ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు రావడంతో చెరువు అలుగు కూడా పొంగి, పోర్లి ప్రవహించడంతో సుబ్బాయి గూడెం రోడ్డు నుంచి పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వరకు వెళ్ళు రహదారి మైత్రీ రోడ్డు కోతకు గురైంది. ఈ రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాకపోకల పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామంలో ఆదివారం, గురువారం తిరుపతమ్మ దేవాలయం కు వచ్చే భక్తులు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ఆలయానికి వచ్చే వాహనాలకు ఈ రోడ్డు నుంచి అనుమతిస్తారు. ముఖ్యంగా అమ్మవారి ఉత్సవాల సమయంలో ఆధారిగుండానే వాహనాలు ఆలయం వద్దకు. ఇంత ప్రధానితో ఉన్న రహదారి నీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని భక్తులు అంటున్నారు ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి వాహనాలు రాకపోకలును పునర్దించాలని ప్రజలు కోరుతున్నారు

తగ్గిన 'విజయ' ధరలు

ప్రజాశక్తి-గన్నవరం: జిఎస్‌టి తగ్గిన నేపథ్యంలో పాల ఉత్పత్తుల ధరలు తగ్గాయని విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. యుటిహెచ్ పాలు లీటరు రూ.75 నుంచి 70కి, పన్నీర్ కిలో రూ.400 నుంచి 380, వెన్న కిలో రూ. 560 నుంచి రూ. 530, నెయ్యి కిలో రూ. 630 నుంచి రూ.600 , ఫ్లెవర్డ్ మిల్క్ లీటర్ రూ.125 నుంచి 120 తగ్గినట్లు తెలిపారు.

ఆయుర్వేద దినోత్సవం

ప్రజాశక్తి-బంటుమిల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆయుర్వేద దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల సెమినార్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ జగన్మోహన్ మోహనరావు కీలకోపన్యాసం చేశారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వంటగదిలోనే లభించే జీలకర్ర, వెల్లుల్లి, ఆవాలు, అల్లం మొదలైన వాటితోనే మెరుగైన ఆరోగ్యం సాధించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బి.దేవ జయరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బి ఆనందకుమార్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ ఆర్ హిమాలినీ దేవి, రామారావు, చలం ప్రసాద్ , జ్యోత్స్న, రత్న పాల్గొన్నారు.

టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ టూ వీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం రాత్రి జరిగినట్లు నూతన అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కిన్నెర కాంప్లెక్స్‌లో ది గుడివాడ టూవీలర్ మెకానిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చెరుకూరి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడిగా అన్సారి, కార్యదర్శిగా వి.సింహాచలం, కోశాధికారిగా పినపాల మధులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కొండపల్లి మధుబాబు, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: నగర పరిధిలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక సోమవారం సాయంత్రం మల్కాపట్నం పేర్ని కష్ణమూర్తి కాలనీలో ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు గన్నవరం క్రీడాకారిణులు

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ స్థాయి త్రోబాల్ అండర్ 19 ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు ఎంపికైనట్లు క్లబ్ సెక్రటరీ, శిక్షకులు ధనియాల నాగరాజు తెలిపారు. వెంకట నరసింహాపురంకు చెందిన ఇ.సాహితి, వీరపనేనిగూడెంకు చెందిన బి.మేఘన బెంగుళూరులో జరగనున్న జాతీయ స్థాయి త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు.



జీవనోపాధి పెంపునకు చర్యలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో జిల్లాలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో డీఆర్డీఏ, పరిశ్రమలు, వ్యవసాయ, మత్స్య, ఉద్యాన, పశు సంవర్ధక, ఎస్సీ బీసీ కార్పొరేషన్లు, ఎల్డిఎం, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో జిల్లాలో జీవనోపాధి మెరుగుదలకు చేపట్టవలసిన కార్యచరణపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడం, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడం, సంప్రదాయ జీవనోపాధి మార్గాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం సబ్సిడీ రాయితీల కోసం కాకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి, యూనిట్లు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకొని వారి మెరుగైన జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఎ, ఏపీ ఎంఐపి పిడిలు హరిహరనాథ్, ఎస్వీ రత్నాచార్యులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఓ అవినీతిపై చర్యలు శూన్యం..!

ప్రజాశక్తి-నందివాడ:

ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం గ్రామంలో విలేజ్ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జక్కుల జగపతిబాబు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు పాసు పుస్తకాలు ఇవ్వాలంటే ఒక్కో పుస్తకానికి రూ.7 వేల నుండి 10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో పెదవిరివాడ గ్రామంలో చేసిన సందర్భంలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొన్నట్లు చెబుతున్నారు. కొందరు నాయకుల స్వలాభాల కోసం ఇటీవల కాలంలో జరిగిన బదిలీలలో భాగంగా అధికార పార్టీ నాయకుల అండతో మండలంలోనే తిరిగి విధుల్లో కొనసాగుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల 49 సెంట్ల భూమికి మ్యూటేషన్ చేయడం కోసం రూ.35 వేలు డిమాండ్ చేశారు. దీంతో ఒక సంవత్సర కాలం పాటు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి విసుగెత్తిన వ్యక్తి రూ.15 వేలు ఇచ్చాడు. రెండు రోజుల్లో పని అయిపోతుందని, తాను నివాసం ఉంటున్న ఏలూరుకు వచ్చి మిగిలిన రూ.20 వేలు ఇవ్వాలని విఆర్ఓ డిమాండ్ చేశాడు. ఈఏడాది జూన్‌లో సదరు విఆర్వోపై విజయవాడ గొల్లపూడిలో ఉన్న ఏసీబీ ఆఫీస్‌లో ఫోన్ రికార్డులతో ఫిర్యాదు చేయగా ఉన్నత అధికారులకు పంపించి తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలలు గడిచినా నేటి వరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. దీనిపై నందివాడ ఎంఆర్ఓ గురుమూర్తిరెడ్డి స్పందిస్తూ మ్యూటేషన్ పేరిట ఉన్నతాధికారుల పేర్లు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న వీఆర్వోలపై నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వీఆర్వోలకు హెచ్చరికలు జారీ చేస్తూ, సదరు అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సింహాద్రి వికాస్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబు తనయుడు యువ నాయకులు సింహాద్రి వికాస్ జన్మదిన వేడుకలు అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వికాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ సైకం బాబురావు, న్యాయవాది నరహరిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి-ఉయ్యూరు: లింగ నిర్ధారిత వీర్యం ద్వారా దూడల సంఖ్య పెంచి, పాల ఉత్పత్తి వృద్ధి చెంది రైతు ఆదాయం పెరుగుతుందని పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. గండిగుంటలో మంగళవారం నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనను జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చిలకపాటి రాజీవ్‌తో కలసి ప్రారంభించారు. లేగ దూడల ప్రదర్శనలో 68 దూడలు పాల్గొనగా అందులో మాదాల సుబ్రమణ్యేశ్వరరావు, వల్లభనేని నాగభూషణం (భూషయ్య) దూడలకు ప్రథమ బహుమతి, తాతినేని వెంకట్రావు దూడలకు తృతీయ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 135 పశువులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, చిననరసింహులు, చంద్రమోహన్, రామ్ శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పని గంటల పెంపుపై సిఐటియు నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కార్మికుల కష్టాన్ని పెట్టుబడిదారులు దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం చేసిన పని గంటల పెంపు చట్టాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ పేర్కొన్నారు. మంగళవారం కోనేరు సెంటర్లో మచిలీపట్నం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ, కార్పొరేటర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరాలు కురిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు, సిఐటియు ఉపాధ్యక్షులు మర్రపు పోలినాయుడు, జిల్లా కమిటీ సభ్యులు టి చంద్రపాల్, డి.సత్యనారాయణ మురా కార్మికులు పాల్గొన్నారు.





గాయత్రీదేవిగా కొండలమ్మ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం గాయత్రీ దేవిగా అలంకరించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు, తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్లేపల్లి సుగుణ శేఖర్ తదితరులను ఏర్పాట్లను పరివేక్షించారు. జిల్లా నీటి పారుదల ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఉదయం భగవద్గీత పారాయణ, శ్రీ రుక్మిణి సత్యభామ, వేణుగోపాల భజన సమాజం, వడ్లమన్నాడు శ్రీ రామలింగేశ్వర మహిళ భజన సమాజం, మల్లంపల్లి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి శ్రీ మహి కూచిపూడి నాట్య నిలయం, కైకలూరు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.



పరిహారం కోరుతూ రాస్తారోకో

ప్రజాశక్తి-ఉయ్యూరు: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గండిగుంట సమీపాన సోమవారం రాత్రి కారు ఢీకొని మృతిచెందిన విన్నకోట శ్రీరాములు కుటుంబానికి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కుటుంబసభ్యులు, బంధువులు, బోరుపని యూనియన్ నాయకులు మంగళవారం ఉయ్యూరు సెంటర్లో రాస్తారాకో నిర్వహించారు. మృతుని కుటుంబానికి కారు యజమాని నుండి రూ.15 లక్షలు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ రింగ్ సెంటర్‌లో బైఠాయించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఐ టీవీవీ రామారావు, రూరల్ ఎస్సై సురేష్‌బాబు సిబ్బందితో వచ్చి కారు నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని చట్టంప్రకారం చర్యలు తీసుకుని, మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.

కృష్ణానదికి వరద ఉధృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమలో కీష్ణానదికి మరోసారి వరద పోటెత్తింది. ప్రకాశం బ్యారేజీ నుండి నాలుగు లక్షలకు పైగా క్యూసెక్కుల నీరు విడుదల కాగా అది పులిగడ్డ ఆక్విడేట్ వద్ద వంతెనకు సమాంతరంగా 14.5 అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో నదీ గర్భంలోని గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు అధికారులు అప్రమత్తమై మండలంలోని పాత ఎడ్ల లంక, పులిగడ్డ, పల్లిపాలెం, రేగులలంక, వసుమట్ల, దక్షిణ చిరువోలు, లంక మేడి, లంక అయ్యవారిపాలెం గ్రామాల ప్రజలను అప్రమత్తం అదికారులు అప్రమత్తం చేశారు.



బధిరులకు సముచిత స్థానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమాజంలో బధిరులకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు బి.రవిప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ బధిరుల దినోత్సవం, సంజ్ఞల భాషా దినోత్సవాన్ని మంగళవారం స్థానిక వాకర్స్ క్లబ్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా పదకొండు మందికి టచ్ ఫోన్‌లు, ఐదుగురికి చెవిటి మిషన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, వి.కామరాజు, ఉమ్మడి జిల్లాలోని విభిన్న ప్రతిభ వంతులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా
బుధవారం
24 సెప్టెంబర్ 2025




క్యూలైన్లలో దర్శనానికి వెళ్తున్న ప్రజలు











సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ప్రజలు



పున్నమి ఘాట్‌లో ఉత్సవాలను తిలకిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్













అలరిస్తున్న 'ఉత్సవ్'

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్

విజయవాడ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు సంగీత కళాశాలలో మంగళవారం సాయంత్రం కూచిపూడి నృత్య కార్యక్రమం కన్నుల పండువుగా సాగింది. ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన కూచిపూడి నాట్యాచార్య కంచికట్టు వాసుదేవరరావు శిష్యబృందంచే కూచిపూడి నృత్య రవళి కార్యక్రమం జరిగింది. హర్షిని, సుప్రియ, చైత్రిక, చైత్ర, పావని, వినీల, బిందు యోషిత, ప్రియవద్ద, తపశ్య, మోక్షిత ప్రదర్శించిన భజమానస, జయదేవుని అష్టపది, స్వాగతం కృష్ణ, నవ దుర్గలు, కులుకగ నడవరో కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులకు కనువిందు చేశాయి.

విజయవాడ ఉత్సవ్‌లో గవర్నర్

విజయవాడ ఉత్సవ్ ఈ ఏడాది దసరా ఉత్సవాలకు మరింతగా ఆధ్యాత్మిక శోభ తీసుకువచ్చిందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం భవానిపురం పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన విజయవాడ ఉత్సవ్‌లో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్సవ నిర్వాహకుల నుంచి ఘన స్వాగతం లభించింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ స్వయంగా గవర్నర్‌కు ఆతిథ్యం పలికారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను గవర్నర్ తిలకించారు. ఉత్సవ్ సాంస్కృతిక వేదికపై సరిగమ విజేత వాగ్దేవి ఆలాపన చేసిన గానామృతం, విజయవాడకు చెందిన తన్మయి బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలను గవర్నర్ ఆసక్తిగా వీక్షించారు. కళాకారుల ప్రతిభను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ సెక్రెటరీ అజయ్ జైన్, కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వామ్యం కావాలి : ఎంపి

విజయవాడ ఉత్సవ్‌లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల తర్వాత నగర వాసులు ఉత్సవ్‌లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తున్నారన్నారు. 28న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, 29న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 28న మూడు వేల మంది కళాకారులతో బందర్ రోడ్డులో కార్నివాల్ పేరిట అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరుగుతుందన్నారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

• గాయత్రీదేవిగా దుర్గమ్మ దర్శనం • దర్శించుకున్న పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - విజయవాడ, సిటీ, అర్బన్

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు గాయత్రీ దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. సర్వదర్శనం క్యూ లైన్‌తో పాటు రూ.100, రూ.300 టికెట్ల క్యూలైన్లలో యాత్రికుల రద్దీ కొనసాగింది. తొలి రోజున 75 వేల మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకోగా రెండో రోజు సాయంత్రం ఐదు గంటల సమయానికి 61 వేల మంది దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సిసి ఫుటేజ్ ద్వారా ఉత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు, విఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. కలెక్టర్, సీపీ, విఎంసీ కమిషనర్ వేర్వేరుగా క్యూలైన్‌లలో ఉన్న యాత్రికులతో ఉత్సవ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కింద స్థాయి సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. ఈ క్రమంలో ప్రసాదాల తయారీ భవనంలో జరుగుతున్న లడ్డు ప్రసాదాల నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రెండో రోజు సాయంత్రం ఐదు గంటల సమయానికి అమ్మవారి పలు సేవలు, దర్శన టికెట్ల విక్రయాల ద్వారా రూ.25,48,725 ఆదాయం చేకూరినట్లు అధికారులు తెలిపారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించే ఆది దంపతుల నగరోత్సవ సేవ మంగళవారం సాయంత్రం కనుల పండువగా సాగింది. శ్రీగంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై ఊరేగింపుగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో పాటు కేరళ వాయిద్యాలు, కోలాట నత్యాలు, కావడి నృత్యాలతో పలువురు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మహా మండపం నుంచి ప్రారంభమైన నగరోత్సవం కనకదుర్గనగర్, రథం సెంటర్, దుర్గాఘాట్, దుర్గగుడి ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మని రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్.సవిత, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బండారు శ్రావణి, గల్లా మాధవి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, తెలంగాణ రాష్ట్ర మెదక్ లోక్ సభ సభ్యులు రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. మంత్రులు, శాసనసభ్యులకు వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో సీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.



దుర్గమ్మ సేవలో సేవాదళ్

దుర్గమ్మ దర్శనార్థం ఇంద్రకీలాద్రికి వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు పోలీసు సేవాదళ్ బృందాలు చక్కటి సేవలందిస్తున్నాయి. పది మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బృందాలు వేకువ జాము నుంచి రాత్రి దర్శనం పూర్తయ్యే వరకు దివ్యాంగులు, వృద్ధులు దర్శనం చేసుకోవడంలో సాయం చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాయి. ఓ వికలాంగురాలు ప్రత్యేక బస్సులో ఇంద్రకీలాద్రి పైకి చేరుకోగా అక్కడి నుంచి చక్రాల కుర్చీలో సేవాదళ్ సభ్యులు ఆమెను దర్శనానికి తీసుకువెళ్లారు. పోలీస్ ఏఆర్ విభాగానికి చెందిన ముగ్గురు మహిళా సేవాదళ్ సభ్యులు తనకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారని, వారికి, పోలీస్ శాఖకు, దేవస్థానానికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇంద్రకీలాద్రికి విచ్చేసిన యాత్రికులు కృష్ణయ్య, రజనీ పేర్కొన్నారు.



ఆలయంలోకి చెప్పులతో ప్రవేశం

ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో అపచారం జరిగింది. దుర్గమ్మ అంతరాలయానికి అతి సమీపంలో ముగ్గురు వ్యక్తులు చెప్పులతో ప్రవేశించారు. అయితే, అధికారులు, పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ చెప్పులతో ఆలయంలోకి ఎలా ప్రవేశించారని యాత్రికుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్గగుడి లోని సిసి ఫుట్టేజి ఆధారంగా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దసరా ఉత్సవాలను డ్రోన్లతో పర్యవేక్షణ : కమిషనర్

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు డ్రోన్లతో పర్యవేక్షనతో, వసతుల్లో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వినాయకుని గుడి, కెనాల్ రోడ్, సీతమ్మవారి పాదాలు, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెప్పుల స్టాండ్లు ఉన్నప్పటికీ రోడ్ల పైన చెప్పులను వదిలేయటం చూసి ప్రజలకు సౌకర్యాలను మరిన్ని పెంచాలని, అవసరమైన చోట ఉచిత చెప్పుల మరియు సామాన్లు భద్రపరిచే స్టాండ్ల సంఖ్య పెంచమని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా నిరంతరం స్టాక్ పాయింట్ల నుండి త్రాగునీటి పాయింట్లకు సరఫరా అయ్యేటట్టు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని వాడుక నీరు నిరంతరం అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా అన్ని వసతులు కలిగి ఉండాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం డ్రోన్లతో అధికారులు పర్యవేక్షిస్తూ పారిశుధ్య నిర్వహణలో కానీ విజయవాడ నగరపాలక సంస్థ కల్పించే వసతుల్లో కానీ ఏమాత్రం లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గ్రీన్ దసరా

స్వచ్ఛోత్సవ- స్వచ్ఛత హి సేవలి లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో గ్రీన్ దసరా వేడుకలు జరిగాయి. అందులో భాగంగా మధురానగర్, ఫార్చ్యూన్ మురళి పార్క్ మరియు పున్నమిక హోట్ వద్ద విజయవాడ ఉత్సవంలో ప్లాస్టిక్ రహిత అమ్మవారును అలంకరించారు. ఈ దసరా గ్రీన్ దసరా వేడుకలను నిర్వహించినందుకు కమిషనర్ ధ్యానచంద్ర వారిని అభినందించారు.

నేడు ఉపరాష్ట్రపతి రాక

ప్రజాశక్తి-గన్నవరం: ఈ నెల 24వ తేదీన భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కుటుంబ సమేతంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక భద్రత అధికారి సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ బుధవారం సాయంత్రం ఉపరాష్ట్రపతి వస్తారని, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. లోపలికి వచ్చే వాహనాలకు సరైన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రికి గ్రీన్ రూమ్ ఏర్పాటును పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భ:గా వాహన శ్రేణి రిహార్సల్స్ ఐపీఎస్ అధికారి జిఆర్ రాధిక పర్యవేక్షించారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, విమానాశ్రయం సిఎస్ఓ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ:** ఉపరాష్ట్రపతి సీపీ రాధాకష్ణన్ విజయవాడ నగర పర్యటనకు రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఉప రాష్ట్రపతి బుధవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పర్యటనకు సంబంధించి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం దుర్గగుడి ఈవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో వీకే శీనా నాయక్, అధికారులు పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్:** ఉపరాష్ట్రపతి రాధాకష్ణన్ నగరానికి రానున్న నేపథ్యంలో ప్రధాన వేదిక అయిన పున్నమి ఘాట్‌లో ఏర్పాట్లను ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం పర్యవేక్షించారు. స్పష్టమైన సూచికలతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. ఏసిపి దుర్గారావు, సిఐ ఉమామహేశ్వరరావు, ఎస్సై ప్రకాష్‌లతో మాట్లాడి భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

విఐపి దర్శన స్లాట్ రద్దు

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకష్ణన్ బుధవారం సాయంత్రం కనకదుర్గ ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో మధ్యాహ్నం విఐపి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉపరాష్ట్రపతి నాలుగున్నర గంటల ప్రాంతంలో విజయవాడ ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారని, ఈ నేపథ్యంలో మధ్యాహ్న వీఐపీ దర్శన స్లాట్ (3 నుంచి 5 గంటల వరకు) రద్దు చేసినట్లు తెలిపారు.



దర్శన ఏర్పాట్లు పరిశీలన

దసరా ఉత్సవాల వేళ ఇంద్రకీలాద్రిపై సందర్శకులకు కల్పిస్తున్న దర్శన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా పరిశీలించారు. క్యూలైన్లో వెళ్లి దర్శనాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. యాత్రికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. దర్శనార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యాత్రికుల తో కలిసి అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా ఉత్సవాలకు దూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న వేళ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడారు. సీతమ్మ వారి పాదాల వద్ద యాత్రికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.



మహిళా ప్రజాప్రతినిధులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఒ శీనానాయక్




ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సోమవారం రాత్రి 11 గంటలకు ఎంజీ రోడ్ ఈట్ స్ట్రీట్ నందు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై విఎంసి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛోత్సవం - స్వచ్ఛత హి సేవలో భాగంగా ఈట్ స్ట్రీట్‌లో ఆహారం సేవించడానికి వచ్చిన ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అంటే ఏంటి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వియోగం వల్ల కలిగే దుష్ప్రయోజనాలు అలాగే పర్యావరణ హితమైన వస్తువులు అంటే ఏంటి, పర్యావరణ హితమైన వస్తువులను ఎందుకు వాడాలి, వాటిని వాడటం వల్ల ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుంది వంటి అంశాలపై ప్రజలకు, వ్యాపారస్తులకు, వీధి నాటకం ద్వారా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి- నందిగామ

శానిటేషన్ వర్కర్స్‌కు పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. నందిగామ మండలం ప్రభుత్వ పాఠశాలలో పని చేసే శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం మంగళవారం బి లక్ష్మి అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశాని ఉద్దేశించి గోపాల్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, అదనపు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ మైమున్, వరలక్ష్మి, లావణ్య, అన్నపూర్ణ, సువార్త, బేబీ, వసంత, కమలమ్మ, పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఒబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగపవన్ కుమార్



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాంగ్రెస్ పార్టీ ఒ.బి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నానికి చెందిన వల్లభనేని నాగపవన్ కుమార్‌ను నియమిస్తూ ఆ పార్టీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నాగ పవన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒబిసి వర్గాల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం కృషి చేస్తానని తెలిపారు. వల్లభనేని నాగపవన్ కుమార్ నియామకంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

చందాపురంలో గాయత్రీదేవిగా దుర్గమ్మ

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ మండలం చందాపురం గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మంగళవారం దుర్గమ్మ తల్లి గాయత్రీ దేవి గా అలంకరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని దుర్గమ్మ ను దర్శించుకుని పూజలు నిర్వహించారు. గాయత్రీ దేవి గా దుర్గమ్మ ను అలంకరణ చేయడం తో ప్రజలు నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నందిగామ అధ్యక్షురాలు కొంగర తిరుమల దేవి, గ్రామ మహిళలు కోలాటం నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కంచికచర్ల :కంచికచర్ల బైపాస్ సమీపంలోని శుద్ధ వాగులో గల్లంతయిన వ్యక్తి మతదేహం మంగళవారం లభ్యమైంది. కంచికచర్ల మండలం బత్తినపాడు గ్రామానికి చెందిన కామా శ్రీనివాసరావు (30) తన బైక్‌పై చెవిటికల్లువైపు ఆదివారం మధ్యాహ్నం వెళుతుండగా శుద్ధవాగు దాటే ప్రయత్నంలో బైక్ అదుపుతప్పి వాగులో జారిపడి కొట్టుకుపోయాడు. రెవెన్యూ అధికారులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టి గల్లంతైన శ్రీనివాసరావు మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు తీసుకువచ్చారు.

పవిత్ర సంగమంలో 'విజయనర్తనం' ఉత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలోని పవిత్రసంగమం వద్ద విజయనర్తనం ఉత్సవాలను కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను కెడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు సోమవారం రాత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్ మాట్లాడుతూ దసరా సాంస్కృతిక, ఆధ్యాత్మిక



మహెూత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు. విజయనర్తనంలో భాగంగా మంగళవారం నిర్వహించిన కళా ప్రదర్శనలు, కూచిపూడి నృత్య ప్రదర్శన, జానపదం, మ్యాజిక్ షో, మిమిక్రీ, కోలాటం, సినీ భక్తి విభావరి ఆకట్టుకున్నాయి.



పని గంటల పెంపుపై నిరసన

ప్రజాశక్తి ఎ.కొండూరు : పని గంటలు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాలను ఉపసంహరించు కోవాలని కోరుతూ మంగళవారం ఎ.కొండూరు మండలం కంభంపాడు మెయిన్ సెంటర్‌లో సీఐటీయు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాల్లో పని గంటలు పెంచుతూ చేసిన చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ముఠా వర్కర్స్ నాయకులు కథారు శ్రీను, పెద్దోడు, మందకోళ్ల లకుము, నందా, ఆటో కార్మికులు కోడూరు పుల్లయ్య, వెంకటేశ్వరావు, రైతు సంఘం నాయకులు రావుల రామకష్ణ ఆటో, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతకు హిందీ దోహదం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : విభిన్న భాషలు కలిగిన మనదేశ ప్రజలందరిలో సోదర భావం పెంపొందించి, ప్రజలందరికీ ఐక్యం చేసే శక్తి హిందీ భాషకు ఉందని కెబిఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. హిందీ సమారోహ్ సందర్భంగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థుల అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ జాతీయోద్యమ సమయంలో జరిగిన హిందీ ఉద్యమం భారతజాతిని ఐక్యం చేయడంలో ఎంతో దోహదం చేసిందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ భాషలో ప్రావీణ్యత సాధించడం ద్వారా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం సాధ్యమవుతుందన్నారు. ప్రథమ బహుమతి పొందిన కటారి షణ్ముఖప్రియ, ద్వితీయస్థానం సాధించిన ఎస్.కె.ఆసియా, అధ్యాపక విభాగంలో విజయం సాధించిన కె.శారదలను అభినందించి, బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైషమ్యాలకు తావులేకుండా ఉత్సవాలు చేసుకోవాలి : ఎసిపి

ప్రజాశక్తి-వీరులపాడు : వైషమ్యాలకు తావు లేకుండా గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని నందిగామ ఎసిపి తిలక్ పేర్కొన్నారు. వీరులపాడు మండలం నరసింహారావుపాలెంలో సోమవారం రాత్రి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటులో రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో మంగళవారం ఇరు వర్గాల ప్రతినిధులతో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎసిపి తిలక్, తహశీల్దార్ రవికుమార్, సిఐ చవాన్, ఎస్ఐ అనిల్ గ్రామంలోని పెద్దలు, హిందూ పరిషత్ సంఘాలు, అమ్మవారి భక్తులతో చర్చలు జరిపారు. రామాలయంలో ఒక వర్గం, పంచాయతీ కార్యాలయం ఎదుట మరో వర్గం అమ్మవారి పూజలు, బతుకమ్మలు ఆడుకునేందుకు చర్చల్లో ఇరు వర్గాలను ఒప్పించారు. ఈ సందర్భంగా ఎసిపి



తిలక్ మాట్లాడుతూ.. రాజకీయాలకు తావులేకుండా అమ్మవారి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. వివాదాల సృష్టించాలని చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ శీలం రమణారెడ్డి, వేమిరెడ్డి కోటిరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు కృష్ణకుమారి, కృష్ణారెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

పని గంటల పెంపు బిల్లు ఉపసంహరించుకోవాలి



ప్రజాశక్తి-విస్సన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పని గంటల పెంపు బిల్లు దుర్మార్గమని సిఐటియు విస్సన్నపేట మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు మండిపడ్డారు. విస్సన్నపేట స్థానిక బస్టాండ్ వద్ద పని గంటల పెంపును నిరసిస్తూ మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకోవటం కోసం పని గంటలను పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిఐటియు నాయకులు గంజినిపోయిన రాము, ఎస్కే భాష, తాపీ వర్కర్ యూనియన్ నాయకులు మర్రిబోయిన అప్పారావు పాల్గొన్నారు

ఎల్ఒసి పత్రం అందజేత

ప్రజాశక్తి- జగ్గయ్యపేట

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన చలమల అక్కమ్మకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సిఫార్సుల సిఎం సహాయనిధి కింద ఆర్థిక సహాయం మంజూరైంది. సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.2 లక్షల ఎల్ఓసి పత్రాన్ని మంగళవారం జగ్గయ్యపేటలోని తన నివాసంలో బాధితురాలు అక్కమ్మకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి విజయ నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, గండు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - తిరువూరు : పెరిగిన ధరలు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచమంటే పెంచని టిడిపి కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచటం దుర్మార్గమని, అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిరువూరు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ నాగరాజు, ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్ అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబానికి ఏ.కొండూరు మండలం కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ యెలినేని కృష్ణారావు మంగళవారం అందజేశారు. సంఘం సభ్యులైన రైతు గుడిపూడి అశోక్ మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. ఈ క్రమంలో క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య గుడిపూడి దుర్గాకు అందజేసినట్లు కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసీసీ బ్యాంక్ కంభంపాడు బ్రాంచ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ ఆజాద్, సూపర్‌వైజర్ ఎం.యేసోబు, సంఘ కార్యదర్శి గడ్డి జమలారెడ్డి పాల్గొన్నారు.

లెప్రా సొసైటీకి అవార్డు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: లెప్రా సొసైటీకి డబ్ల్యుహెచ్ఓ ఈస్ట్ ఆసియా పబ్లిక్ హెల్త్ ఛాంపియన్ అవార్డు లభించింది. వైద్య రంగంలో వినూత్నతలో అగ్రగామిగా నిలుస్తూ వికలాంగత నివారణకు కష్టమ్ మేడ్ ఫుడ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేసింది. 11 రాష్ట్రాల్లో కుష్టు వ్యాధితో పాటు క్షయ వ్యాధి, హెచ్ఐవి, బోదకాలు వంటి ఇతర ఆరోగ్య సమస్యలను కూడా పరిష్కరించడానికి తన సేవలను విస్తరించింది. లెప్రో సొసైటీ సేవలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) సౌత్ ఈస్ట్ ఆసియా రీజియన్ లెప్రా సొసైటీకి పబ్లిక్ హెల్త్ ఛాంపియన్ (ఇనిస్టిట్యూషన్ కేటగిరి) అవార్డు ప్రదానం చేసింది. అవార్డు అందుకున్న సంస్థ సీఈఓ ప్రశాంత కుమార్ మాట్లాడుతూ.. పేదలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి-గంపలగూడెం : దోమలు బెడదతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ నిర్వహించినట్లు గాదవారిగూడెం గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సాయంత్రం గ్రామంలో పలు వీధుల్లో ఫాగింగ్ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్



ప్రజాశక్తి-విజయవాడ : న్యాయవాదుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తోందని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఎఐఎల్‌యు) నాయకులు హెచ్చరించారు. ఐలు ఆధ్వర్యంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా విజయవాడ న్యాయస్థాన ప్రాంగణంలో కరపత్రాల పంపిణీ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఐలు జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల సమస్యలను పరిష్కారం చేయాలని, లేని పక్షంలో న్యాయవాదులందరినీ కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐలు జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి, ఆరోగ్య ప్రమాద బీమాలను కల్పించాలని కోరారు. అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు పరచాలన్నారు. న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల, న్యాయ సిబ్బంది నియామకాలు చేపట్టి కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు నగర కార్యదర్శి విరాజారత్నం, అధ్యక్షులు సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు, యూనియన్ నాయకులు అలూరి సుధాకర్ రావు, సొమ్మసాని రవి, ఎన్ శ్యామ్‌బాబు, ఎన్ కోటబాబు, కె క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

101 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మొవ్వ: స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని కూచిపూడి గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 101 మందిని పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నిడుమోలు పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి మాట్లాడుతూ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రహదారి పనులు పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులను ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న పరిశీలించారు. రహదారి పనులను నాణ్యతతో నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



వ్యాపారస్తులకు ఆర్థిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అగ్రగామి ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, 'ఈవాల్వ్' 10వ ఎడిషన్‌ను విజయవాడలో నిర్వహించింది. ఈ సందర్భంగా "ఎంఎస్ఎంఈలు- 10 ట్రిలియన్ ఎకానమీకి ఇంధనం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో వ్యాపారవేత్తలు, పరిశ్రమ నాయకులు, పాలసీ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత ఎంఎస్ఎంఈ రంగం ఎదుర్కొంటున్న అవకాశాలు, సవాళ్లపై చర్చా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్సిస్ బ్యాంక్, ఫారెక్స్ ట్రెజర్, నూటి చక్రవర్తి, యాక్సిస్ బ్యాంక్ ఆర్థిక ధోరణులు, విజయవాడ ఎంఎస్ఎంఈ రంగం రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి సృష్టిలో పోషిస్తున్న కీలక పాత్ర గురించి తెలిపారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, వ్యక్తిగతీకరించిన ఏఐ అనుభవాలు, ఏఐ ఆధారిత ఫోటోగ్రఫీ, ఎడిటింగ్ సాధనాలతో గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈలను ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి కె. ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలం ఉండే 4900 ఎంఏహెచ్ బ్యాటరీ, మెరుగైన ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌తో నిండిన గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, సున్నితమైన గేమింగ్ కోసం పెద్ద వేపర్ ఛాంబర్‌తో కూడా వస్తుందని తెలిపారు. గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ గెలాక్సీ ఏఐ, మెరుగైన ఆడియో టెక్, ఐకానిక్ బ్లేడ్ డిజైన్‌ల ఉత్తేజకరమైన కలయికతో వస్తుందని పేర్కొన్నారు.

రణభేరిని జయప్రదం చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రణభేరి పేరుతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వేలాది మందితో రణభేరి సదస్సు నిర్వహిస్తుందని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, ఏ సుందరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బోధనేతర పనులతో ఉపాధ్యాయులు విసిగిపోతున్నారని, భోదనేతర పనులన్నీ రద్దుచేసి విద్యార్థులకు చక్కటి చదువు చెప్పే వాతావరణం కల్పించాలని ఈ సదస్సు ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన 12వ పిఆర్సి కమిటీ నియామకం, 35 శాతం మధ్యంతర భృతి ప్రకటించటం, పెండింగ్ డిఎలు విడుదల చేయడం, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యూటీ చెల్లింపు తదితర ఆర్థిక డిమాండ్లన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

నందిగామలో యూరియా కొరత



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలంలో పలు సొసైటీలలో యూరియా అందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నందిగామ సొసైటీకి పది టన్నుల యూరియా లోడు రావటంతో రైతులు ఎగపడ్డారు. నందిగామ మండలం అడవిరావులపాడు, కొణతమాత్మకూరు, గోళ్లమూడి, చెరువుకొమ్ముపాలెం, మాగల్లు తదితర సొసైటీలకు అరకొరగా యూరియా బస్తాలు వస్తున్నాయి. రైతులకు పూర్తి స్థాయి సమాచారం లేకుండానే సొసైటీలలో యూరియా పంపిణీ చేస్తున్నారు. ఎకరానికి కట్ట యూరియా కావాల్సి ఉండగా అర కట్ట కూడా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని సొసైటీ అధికారులు తిరకాసు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మద్దతు ధర అందించలేని ప్రభుత్వాలు కనీసం సబ్సిడీ ఎరువులు సైతం అందించాలని రైతు సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నగరంలో 'కర్మణ్యే వాధికారస్తే' చిత్ర బృందం సందడి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో కర్మణ్యే వాధికారస్తే'చిత్ర యూనిట్ సందడి చేసింది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని చిత్ర దర్శకుడు చల్లపల్లి అమర్దీప్ కోరారు. భవానిపురంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు చల్లపల్లి అమర్దీప్ మాట్లాడుతూ సీనియర్ నటుడు బ్రహ్మాజీ, నటుడు శత్రు మాస్టర్ మహేంద్రన్‌తో కలిసి కర్మణ్యే వాధికారస్తే చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. తొలిసారిగా ఏ విధమైన డైలాగులు లేకుండా విడుదల చేసిన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. అక్టోబర్ 1న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. సమావేశంలో హీరోయిన్లు యజ్ఞ, అయేషా, నిర్మాత డిఎన్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించడం జరిగిందని, క్రైమ్, థ్రిల్లర్ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయని చెప్పారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికారం అందజేత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గర్భవతులు, బాలింతలు, పిల్లలలకు పౌష్టికహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.నాగమల్లేశ్వరి, కె.సుజాత తెలిపారు. మండలంలోని పెనమకూరు, పిల్లివానిలంక గ్రామాలలో మంగళవారం పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్లు మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక పోషక విలువలు ఉంటాయని తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కోసూరు పొలాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.2,300ల నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు కూచిపూడి ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు.

ముద్దాయి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 22న ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించి రిమాండ్ ముద్దాయి తప్పించుకోవడానికి కారణమైన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర బాబు సస్పెండ్ చేసిన విధితమే. ఈ నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ సదరు ముద్దాయిని పట్టుకోవడానికి ఎఆర్ఎడిసిపి కుంబా కోటేశ్వర రావు నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సదరు ప్రత్యేక బృందాలను చుట్టు పక్కల జిల్లాలైన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి బృంధాలతో సమన్వయం చేసుకుంటూ ఎట్టి పరిస్థితుల్లో సదరు ముద్దాయిని పట్టుకోవాలని పోలీసు కమిషనర్ ఆదేశించారు.

బస్సులో పోగొట్టుకున్న పర్సు అప్పగింత

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు శివారు కంచర్లవానిపురంకు చెందిన షేక్ బాజీ బాబు గుడివాడ నుండి అవనిగడ్డ వెళ్లే బస్సులో మంగళవారం ప్రయాణం చేసి తన పర్సును పోగొట్టుకున్నారు. బస్ కండక్టర్ గుమ్మడి స్వరాజ్యంకు ఆ పర్సు దొరికగా దానిలో 2,500 రూపాయలు, ఎస్‌బిఐ ఎటిఎం కార్డు, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు ఉన్నాయి. దొరికిన పర్సును ఆమె పామర్రు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్‌కు అందజేశారు. ఏటీఎం కార్డు ఆధారంగా బాజీ ఫోన్ నెంబర్ తెలుసుకుని అతనికి సమాచారం అందించారు. పోయిందనుకున్న పర్సును నిజాయితీగా తీసుకొచ్చి అప్పగించిన కండక్టర్‌కు బాజీ ధన్యవాదాలు తెలుపగా పామర్రు ఎస్ఐ. రాజేంద్రప్రసాద్ ఆమెను అభినందించారు.

అంత్యక్రియలను అడ్డుకోవడం అమానవీయం

ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ బాబు

ప్రజాశక్తి -మచిలీపట్నం రూరల్

మరణించిన వ్యక్తి అంత్యక్రియలను అడ్డుకోవడం లాంటి సంఘటనలు మానవత్వానికి మాయని మచ్చగా మిగులుతాయని ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు. కృష్ణాజిల్లా పెడన మండలం నందిగం గ్రామంలో గిరిజన వ్యక్తి రాంబాబు మరణించగా గ్రామంలో అంత్యక్రియలకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం అత్యంత అమానవీయమని సురేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. నందిగం గ్రామంలో మంగళవారం సురేష్ బాబు పర్యటించి మరణించిన గిరిజన వ్యక్తి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారి అంత్యక్రియలను అడ్డుకోవడమంటే దైవకార్యాన్ని నిరోధించడమేనని అభిప్రాయపడ్డారు. ఊరిలో ఉన్న స్మశాన వాటికల్లో ఎవరూ అనుమతి ఇవ్వకపోవడంతో గ్రామానికి చెందిన రైతు యర్రంశెట్టి లక్ష్మయ్య(తాతయ్య)చొరవ తీసుకొని తన సొంత స్థలంలో రాంబాబు అత్యక్రియలకు అనుమతి ఇచ్చి తన మానవత్వం, దయాగుణాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. లక్ష్మయ్య పలువురికి స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచారని అన్నారు. రాంబాబు అంత్యక్రియలకు సొంత స్థలాన్ని ఇచ్చిన యర్రంశెట్టి లక్ష్మయ్యను సురేష్ బాబు ఇంటికి వెళ్లి సన్మానించారు.

హెచ్‌పివి వాక్సిన్‌తో కేన్సర్‌కు అడ్డుకట్ట

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మహిళలకు కొన్ని రకాల కేన్సర్‌లు రాకుండా హెచ్‌పివి వాక్సినేషన్ ద్వారా అడ్డుకట్ట వేయడం జరుగుతుందని ప్రముఖ గైనకాలజి నిపుణులు డాక్టర్ సాహితీ తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు హ్యూమన్ ప్యాతిలామా వైరస్ వాక్సినేషన్ వేయించుకోవడం ద్వారా పలు రకాల క్యాన్సర్ లు బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. డాక్టర్ ఎల్. సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష, ఆచార్య మారుతి, సహాయ ఆచార్యులు డా సుజాత, స్టాఫ్ నర్స్ పద్మజ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ సాహితినీ వర్సిటీ అధికారులు సత్కరించారు.

రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-మోపిదేవి: రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జీ.సుధారాణి కోరారు. మంగళవారం మోపిదేవి మండలం మెరకనపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో కేవీకే ఆధ్వర్యంలో గ్రామ దత్తత కార్యక్రమం, ఎలుకల యాజమాన్యంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ అభ్యుదయ రైతులున్న ఈ గ్రామాన్ని కేవీకే ద్వారా దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, పర్సన్ కర్రా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు, సొసైటీ సీఈఓ యన్నా వెంకట శ్రీనివాసరావు, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ కే.రేవతి, రైతులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో దేవీ నవరాత్రులు

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలోని మంగళవారం దేవి శరన్నవరాత్రులు నిర్వహించారు. శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ మండపం వద్ద మహిళలు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ ఉత్సాహంగా గడిపారు.



శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా శ్రీ మహాలక్ష్మి



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దసరా ఉత్సవాల సందర్భంగా మంగళవారం చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా సందర్భంగా రెండో రోజు మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయం జాయింట్ సెక్రెటరీ సీరం వెంకట్రావు, కమిటీ సభ్యులు కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన ధర్మారావు, పోతిన సాంబశివరావు, బంక హనుమంతరావు, పిళ్ళా విజయ్ తదితరులు పాల్గొని భక్తులకు అవసరమైన సదుపాయాలను పర్యవేక్షించారు. దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

అన్‌లిమిటెడ్‌తో ఎస్‌బిఐ కార్డ్ పండుగ ఆఫర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు, ఎస్‌బిఐ కార్డ్, 'ఖుషియా అన్‌లిమిటెడ్' ప్రచారంతో పండుగ సీజన్ 2025 కోసం విస్తృతమైన ఆఫర్లను అందిస్తోందని సంస్థ ఇంచార్జి బి. అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.. వినియోగదారులు టైర్ 2, టైర్ 3 నగరాలలో సహా 2900 పైగా నగరాలలో ఆన్లైన్, ఆఫ్లైన్ ప్లాట్ఫార్మ్‌పై 1250 పైగా వ్యాపారులచే నిధులు అందించబడే ఆఫర్లు, అందిస్తున్నామని అన్నారు .క్యాష్ బ్యాక్, తక్షణ డిస్కౌంట్ ఆఫర్ల నుండి ప్రయోజనం పొందవచ్చుని తెలిపారు. ప్రముఖ భాగస్వామ్య బ్రాండ్స్ లో కొనుగోళ్ళపై అద్భుతమైన డిస్కౌంట్లను అందిస్తోంది.అని తెలిపారు.